RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక



పాక్‌కు షాక్ ఇచ్చిన ఐసీసీ.. 5

ఎడిటర్: దూసరి రవీందర్ గౌడ్ | శనివారం 16 నవంబర్ 2024 | సంపుటి : 12 | సంచిక : 300 | పేజీలు : 8 | వెల : 4/-

సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తే
## సహించం

- సొంత ప్రయోజనాల కోసం కొందరు తప్పుడు ప్రచారాలు
- ఇప్పటికే 30శాతం సర్వే పూర్తి
- విధుల్లో 87 వేల ఎన్యుమరేటర్లు
- మంత్రి పొన్నం ప్రభాకర్



.. వివరాలు 2లో

## వరి సాగులో తెలంగాణ టాప్

- 45 లక్షల ఎకరాల్లో సన్న వడ్ల పంట
- సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తున్నాం
- కొనుగోళ్లపై ప్రతిపక్షాల అనవసర రాద్ధాంతం
- జనవరి నుంచి సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం
- మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు



.. వివరాలు 2లో



భూములు లేని పేదలను
## రెచ్చగొట్టారు

- బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో లగచర్లలో దాడులు
- ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

.. వివరాలు 2లో



మోదీ ప్రయాణించే
## విమానంలో సాంకేతిక లోపం

- జార్ఖండ్ దియోఘర్‌లో ఘటన
- ఢిల్లీ నుంచి వచ్చిన మరో విమానం
- రాహుల్‌కూ ఇదే తరహా సమస్య

**డియోఘర్, నవంబర్ 15 :** ప్రధాని నరేంద్రమోడీ ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం ఏర్పడింది. జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని, తిరిగి ఢిల్లీకి వచ్చే సమయంలో విమానంలో టెక్నికల్ స్నాగ్ ఏర్పడింది. జార్ఖండ్ డియోఘర్‌లో ఈ ఘటన జరిగింది. సాంకేతిక లోపాన్ని సరిదిద్దే వరకు విమానం అక్కడే ఉంటుంది. దీంతో ప్రధాని ఢిల్లీకి తిరిగి రావడం ఆలస్యం కానుంది. గిరిజనుల ఐకాన్ బిర్సా ముండా వార్షికోత్సవాన్ని జనజాతీయ గౌరవ్ దివస్‌గా జరుపుకునేందుకు, దీంతో పాటు నవంబర్ 20న జార్ఖండ్ రాష్ట్రంలో జరగబోయే రెండో విడత అసెంబ్లీ

మిగతా 2 లో



# హైదరాబాద్‌లో అలెగ్రో మైక్రో సిస్టమ్

- ఐదేండ్లలో 500 మందికి ఉపాధి
- ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- సంస్థ ప్రతినిధుల బృందం భేటీ

**హైదరాబాద్:** వందేండ్ల చరిత్ర కలిగిన అలెగ్రో మైక్రోసిస్టమ్స్ హైదరాబాద్‌లో సెమీ కండక్టర్స్ ఆర్ అండ్ డీ సెంటర్ ను ఏర్పాటు చేయబోతోందని ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తద్వారా వచ్చే ఐదేండ్లలో 500 మందికి ఉపాధి కల్పించనున్నట్లు చెప్పారు. అలెగ్రో మైక్రో సిస్టమ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది.

మిగతా 2 లో

బీఆర్ఎస్ కార్యకర్తలపై
## కక్షసాధింపు



03

- కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేసి బీఆర్ఎస్ నాయకులనే జైల్లో వేశారు
- లగచర్ల రైతన్నలతో కేటీఆర్ ములాఖత్



లగచర్ల ఘటనలో
## బీఆర్ఎస్ కుట్ర

రైతులను రెచ్చగొడుతున్న కేటీఆర్, హరీశ్‌రావు : మంత్రి శ్రీధర్‌బాబు

.. వివరాలు 3లో

కాంగ్రెస్ విజయోత్సవాలకు
## రంగం సిద్ధం

ఏడాది పాలనపై ఫోకస్ పెట్టేలా కార్యక్రమాలు



.. వివరాలు 2లో

## హరీశ్‌రావు, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరు

త్వరలోనే బీఆర్ఎస్ నుంచి మరిన్ని చేరికలు

- కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఎమ్మెల్యేలు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడి



.. వివరాలు 3లో

## కల్వకుర్తి నియోజకవర్గంలో మావోయిస్టుల లేఖలు

- భూ దాహాన్ని ఖండిస్తూ లేఖలు విడుదల

02



## కేసీఆర్ బాటలోనే సీఎం రేవంత్ రెడ్డి

03

- కాంగ్రెస్ పార్టీకి ఏటిఎంగా తెలంగాణ రాష్ట్రం
- తిట్ల పురాణంతో తెలంగాణ పరువు తీస్తున్నారు
- చర్చల వ్యవహారం.. కలెక్టర్‌పై దాడి వరకు వెళ్లింది
- మూసీ పరివాహక ఇళ్లల్లో నేడు బిజెపి నేతల నిద్ర
- శిల్పకళావేదికలో 21 నుంచి లోక్ మంథన్
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



02

రాజ్యాంగానికి వ్యతిరేకంగా
## వక్ఫ్ బోర్డు


ప్రజాస్వామ్యంలో సుప్రీం కోర్టు కీలకం.. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

## మైనర్ భార్యతో లైంగిక సంబంధం అత్యాచారమే

.. వివరాలు 2లో

## ఫిలిప్పీన్స్‌లో మెడికో అనుమానాస్పద మృతి

- సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరుకు చెందిన స్నిగ్ధగా గుర్తింపు



02

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక
శనివారం 16 నవంబర్ 2024

# పాక్‌కు షాక్ ఇచ్చిన ఐసీసీ..





భారత క్రికెట్ నియంత్రణ మండలి రాసిన లేఖ నేపథ్యంలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు సరికొత్త వాదనను తెరపైకి తీసుకొచ్చింది. భారత్ కనుక తమ దేశంలో నిర్వహించే ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడకపోతే.. తాము టోర్నీ నుంచి వైదొలుగుతామని హెచ్చరించింది. అంతేకాదు ఒలంపిక్స్ నిర్వహణ కోసం భారత్ ఆసక్తి వ్యక్తీకరణ లేఖ రాసిన నేపథ్యంలో.. దానికి వ్యతిరేకంగా ఉద్యమ మొదలుపెడతామని హెచ్చరించింది. ఇలాంటి మేకపోతు గాంభీర్యం మాటలు ప్రదర్శించినప్పటికీ.. టోర్నీలో భారత్ ఆడకుంటే ఎంత నష్టమో పాకిస్తాన్ జట్టుకు తెలుసు. అందువల్లే ఆ దేశ మాజీ క్రికెటర్లతో భారత్ తమ దేశానికి వచ్చి ఆడాలని వ్యాఖ్యలు చేయించింది. మెరుగైన ఆతిథ్యం ఇస్తామని నమ్మబలికింది. అయినప్పటికీ భారత్ పాకిస్తాన్లో ఆడేందుకు ఆసక్తి చూపించడం లేదు. మరోవైపు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ గా జై షా ఎన్నిక కావడం.. త్వరలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ వేదిక మారే అవకాశం కనిపిస్తోంది. హైబ్రిడ్ మోడ్ విధానానికి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అంగీకారం తెలపని పక్షంలో.. ఛాంపియన్స్ ట్రోఫీని దక్షిణాఫ్రికాలో నిర్వహిస్తారని వార్తలు వినిపించాయి. అయితే దక్షిణాఫ్రికా కాకుండా ఇప్పుడు భారత్ లోనే ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహిస్తారని తెలుస్తోంది. ఒకవేళ ఛాంపియన్ ట్రోఫీ భారత్ లో కనుక నిర్వహిస్తే పాకిస్తాన్ మనదేశంలోకి వస్తుందా? వచ్చి ట్రోఫీ ఆడుతుందా? అనేది అనుమానం గానే ఉ ఒదని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు.." హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తే టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ లో పాల్గొంటుంది.. ఒకవేళ పాకిస్తాన్లోనే నిర్వహిస్తే టీమిండియా ఎట్టి పరిస్థితుల్లో అక్కడికి వెళ్ళదు. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా బీసీసీఐ అలాంటి సాహసోపేతమైన నిర్ణయం తీసుకోదు. పైగా భారత ప్రభుత్వం కూడా దానికి ఒప్పుకోదు. అలాంటప్పుడు పాకిస్తాన్ ఒక మెట్టు కిందికి దిగి రావాల్సిందే. లేనిపక్షంలో పాకిస్తాన్ నుంచి టోర్నీ భారత్ వైపు వెళుతుంది. భారత్లో అన్ని క్రికెట్ మైదానాలు అద్భుతంగా ఉన్నాయి. ఇందులో ఎటువంటి అనుమానం లేదు. పాకిస్తాన్ మేనేజ్మెంట్ లాగా మైదానాలకు మరమ్మతులు చేయాల్సిన అవసరం లేదు. ఇటీవలి వరల్డ్ కప్ ను భారత్ క్రికెట్ మేనేజ్మెంట్ ఘనంగా నిర్వహించింది.

ఇప్పుడు ఒకవేళ ఛాంపియన్ ట్రోఫీ భారత్‌లో నిర్వహించాలని ఐసీసీ నిర్ణయిస్తే.. దానికి బీసీసీఐ కచ్చితంగా ఒప్పుకుంటుంది. తెర వెనుక ఎలా గు జైషా చక్రం తిప్పుతారు కాబట్టి పెద్దగా ఇబ్బంది ఉ ఒడదని" క్రికెట్ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.



## వన్డే సిరీస్ ఓటమికి ప్రతీకారం తీర్చుకున్న ఇంగ్లాండ్

ఐదు టి 20 మ్యాచ్ల సిరీస్ లో భాగంగా వెస్టిండీస్ పై ఇంగ్లాండ్ 3-0 తేడాతో ట్రోఫీని దక్కించుకుంది. మరో రెండు మ్యాచ్లు మిగిలి ఉండగానే విజేతగా నిలిచింది. సెయింట్ లూసియా వేదికగా జరిగిన ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆతిథ్య వెస్టిండీస్ జట్టు నిర్ణిత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. ఓపెనర్లు లెవీస్ (3), హోప్(4) పూర్తిగా నిరాశపరిచారు. పూరన్(7), చేజ్(7), హిట్ మేయర్(2) దారుణంగా విఫలమయ్యారు. ఇంగ్లాండ్ బౌలర్ల ధాటికి వెస్టిండీస్ జట్టు ఒకానొక దశలో 5.4 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 37 పరుగులు మాత్రమే చేసింది. దీంతో వెస్టిండీస్ జట్టు కనీసం వంద పరుగులైనా చేస్తుందా? అనే అనుమానం అభిమానుల్లో కలిగింది. ఈ దశలో ఇంగ్లాండ్ బౌలర్లను ప్రతిఘటిస్తూ కెప్టెన్ రోమన్ పావెల్(54), రుమారియో షెఫర్డ్ (34) వెస్టిండీస్ జట్టు ఇన్నింగ్స్ భారాన్ని మోశారు. ఫలితంగా ఆరో వికెట్ కు వీరిద్దరూ 83 పరుగులు జోడిరచారు. ఫలితంగా వెస్టిండీస్ జట్టు గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. చివర్లో అల్జారి జోసెఫ్(21) అదరగొట్టడంతో వెస్టిండీస్ 145 రన్స్ స్కోర్ చేయగలిగింది. ఇంగ్లాండ్ బౌలర్లలో సఖి మహమ్మద్, ఓవర్టాన్ చెరో మూడు వికెట్లు సాధించారు. ఆర్చర్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. 146 రన్స్ టార్గెట్ తో రంగంలోకి దిగిన ఇంగ్లాండ్ జట్టు చివరి వరకు పోరాడిరది. తడబడుతూ లక్ష్యాన్ని చేదించింది. ఇంగ్లాండ్ జట్టులో సామ్ కరణ్(41), లివింగ్ స్టోన్ (39), విల్ జాక్స్ (32) పరుగులు చేశారు.. లక్ష్యం స్వల్పమే అయినప్పటికీ వెస్టిండీస్ బౌలర్లు ఏమాత్రం బెదరలేదు. ముఖ్యంగా అఖిల్ హెూయిసన్ బౌలింగ్లో పరుగులు తీయడానికి ఇంగ్లాండ్ బ్యాటర్లు ఇబ్బంది పడ్డారు. ఇతడు 4 వికెట్లు తీయడంతో ఇంగ్లాండ్ జట్టు ఒక దశలో ఓటమివైపు ప్రయాణించింది. అయితే చివరి ఓవర్లలో ఇంగ్లాండ్ ఆటగాళ్లు దూకుడుగా ఆడటంతో లక్ష్యాన్ని 19.2 ఓవర్లలో చేదించింది. కాగా, తొలి మ్యాచ్లో 7 వికెట్లు, రెండో మ్యాచ్లో 8 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ గెలిచింది. మిగతా నాలుగు, ఐదు మ్యాచులు నవంబర్ 16, 17 తేదీలలో గ్రాస్ ఐలెట్ వేదికగా జరగనున్నాయి. కాగా, ఇటీవల జరిగిన వన్డే సిరీస్ లో వెస్టిండీస్ విజయం సాధించింది. బలమైన ఇంగ్లాండ్ జట్టును ఓడిరచి సిరీస్ సొంతం చేసుకుంది. అయితే అదే ఊపును టీ20 సిరీస్లో కొనసాగించలేకపోయింది. వరుసగా మూడు మ్యాచ్లలో ఓడిపోయి స్వదేశంలో పరువు తీసుకుంది.

## ప్రాక్టీస్ మ్యాచ్‌లో 15 పరుగులకే ఔటైన విరాట్ కోహ్లీ



ఆస్ట్రేలియాతో జరిగే టెస్టు సిరీస్‌కు ముందు.. భారత జట్టు ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతున్నది. పెర్త్‌లో ఇండియా-ఏ జట్టుతో తలపడుతున్న సీనియర్ జట్టు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి సిద్ధం అవుతోంది. అయితే ఇవాళ ప్రారంభమైన 3 రోజుల మ్యాచ్‌లో.. సీనియర్ బ్యాటర్లు పెద్దగా రాణించలేదు. ఇటీవల ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న విరాట్ కోహ్లీ.. ప్రాక్టీస్ మ్యాచ్‌లో కూడా పేలవంగా ఆడాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కేవలం 15 రన్స్ చేసి ఔటయ్యాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌లోనూ అతను విఫలమైన విషయం తెలిసిందే. ఇవాళ్టి ప్రాక్టీస్ మ్యాచ్‌లో మరో స్టార్ బ్యాటర్ రిషబ్ పంత్ కూడా తక్కువ పరుగులకే పెవిలియన్‌కు చేరుకున్నాడు. కవర్ డ్రైవ్‌లతో ఆరంభంలో ఆకట్టుకున్న కోహ్లీ.. ఆ తర్వాత ఓ స్వింగ్ బంతికి .. సెకండ్ స్లిప్‌కు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. కోహ్లీ వికెట్‌ను ముకేశ్ కుమార్ తన ఖాతాలో వేసుకున్నాడు. రిషబ్ పంత్ 19 పరుగులకు క్లీన్ బౌల్డ్ అయ్యాడు. నితీశ్ కుమార్ బౌలింగ్‌లో అతను ఔటయ్యాడు. ఓపెనింగ్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ కూడా తక్కువ రన్స్ చేశాడు. అతను 15 పరుగులకే ఔటయ్యాడు. కోహ్లీ ఔటైన వెంటనే మైదానం విడిచి వెళ్లి మళ్లీ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. ఆరంభంలో రిషబ్ బాగానే ఆడినా.. షార్ట్ పిచ్ బంతులతో బౌలర్లు టార్గెట్ చేయడంతో అతను ఔటయ్యాడు.



## ఒకే ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు.. రంజీ మ్యాచ్‌లో కాంబోజ్ రికార్డు

హర్యానా రంజీ జట్టు బౌలర్ అన్షుల్ కాంబోజ్.. ఒకే ఇన్నింగ్స్‌లో పది వికెట్లు తీసి రికార్డు సృష్టించాడు. రంజీ చరిత్రలో పది వికెట్లు తీసిన మూడవ బౌలర్‌గా అన్షుల్ కాంబోజ్ నిలిచాడు. 23 ఏళ్ల కాంబోజ్ రోహతక్‌లోని చౌదరీబన్సీలాల్ స్టేడియంలో కేరళతో జరిగిన మ్యాచ్‌లో ఆ రికార్డు నెలకొల్పాడు. అతను 30.1 ఓవర్లు వేసి 49 పరుగులు ఇచ్చి 10 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. గత ఐపీఎల్ సీజన్‌లో కాంబోజ్.. ముంబై ఇండియన్స్‌కు ఆడాడు. రంజీ క్రికెట్‌లో ఇప్పటి వరకు మరో ఇద్దరు బౌలర్లు ఒకే ఇన్నింగ్స్‌లో పది వికెట్లు తీసుకున్న వారిలో ఉన్నారు. బెంగాల్‌కు చెందిన ప్రమగ్న ఛటర్జీ 1956లో అస్సాంతో జరిగిన మ్యాచ్‌లో 10 వికెట్లు, రాజస్థాన్‌కు చెందిన ప్రదీప్ సుందరం 1985లో విదర్భతో జరిగిన మ్యాచ్‌లో 10 వికెట్లు తీసుకున్నారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పది వికెట్లు తీసిన ఆరవ ఇండియన్ బౌలర్‌గా కాంబోజ్ నిలిచాడు. అనిల్ కుంబ్లే, సుభాష్ గుప్తే, దేబశిశ్ మోహంతి కూడా ఈ లిస్టులో ఉన్నారు. కాంబోజ్ బౌలింగ్ ధాటికి ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కేరళ 291 రన్స్‌కే ఆలౌట్కైంది. కేవలం 19 ఫస్ట్‌క్లాస్ మ్యాచుల్లోనే కాంబోజ్ 50 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. విజయ్ హజారే ట్రోఫీని హర్యానా గెలవడంతో కాంబోజ్ కీలక పాత్ర పోషించాడు. ఆ టోర్నీలో అతను 10 మ్యాచుల్లో 17 వికెట్లు తీశాడు.



## వికెట్ల మీద వికెట్లు పడగొట్టి.. షమీ సంకేతాలిచ్చాడు..

54 పరుగులు ఇచ్చి నాలుగో వికెట్లు పడగొట్టి.. బెంగాల్ జట్టుకు తిరుగులేని లీడ్ అందించాడు. తొలి ఇన్నింగ్స్ లో బెంగాల్ జట్టు కాలర్ ఎగరేసేలా చేశాడు. బుధవారం 10 ఓవర్లు వేసిన షమీ.. ఒక్క వికెట్ కూడా తీయలేదు. కానీ రెండవ రోజు గురువారం మాత్రం ఆకాశమేహద్దుగా రెచ్చిపోయాడు. తొమ్మిది ఓవర్లు వేసి, 20 పరుగులు ఇచ్చి 4 వికెట్లను పడగొట్టాడు.. శస్త్ర చికిత్స చేయించుకున్న అనంతరం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ రిహాబిలిటేషన్ సెంటర్లో షమీ చికిత్స పొందాడు. ఆ తర్వాత రంజీ క్రికెట్ లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇందులో సత్తా చూపించి.. జాతీయ జట్టుకు ఎంపిక అవుతానని షమీ ప్రకటించాడు. అతడు చెప్పినట్టుగానే రంజీ క్రికెట్లో సత్తా చాటుతున్నాడు. వికెట్ల మీద వికెట్లు తీస్తూ తన ప్రతిభ ఏమిటో బీసీసీఐ సెలెక్టర్లకు అర్థమయ్యేలా చేస్తున్నాడు. ఇటీవలి న్యూజిలాండ్ సిరీస్ లో భారత్ బౌలింగ్ లో లోపాలు కనిపించాయి. అయితే ప్రస్తుతం టీమిండియా ఆస్ట్రేలియా వెళ్ళింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ప్రాక్టీస్ చేస్తోంది. అయితే షమీ టీమిండియాలో చేరితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బౌలింగ్ దళం మరింత బలోపేతం అవుతుందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఆస్ట్రేలియా మైదానాలు బౌన్సీగా ఉంటాయి. అలాంటి చోట షమీ అద్భుతంగా రాణిస్తాడని.. అభిమానులు చెబుతున్నారు.. పెర్త్ టెస్ట్ నాటికి షమీ కనక తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటే.. అతడిని జట్టులోకి తీసుకునే అవకాశాలున్నాయని తెలుస్తోంది.. ఒకవేళ తొలి టెస్ట్ నాటికి కాకపోయినా.. రెండవ టెస్టు సమయానికైనా అతడిని జట్టులోకి తీసుకుంటారని తెలుస్తోంది. ఇక తన పునరాగమనంలో నాలుగు వికెట్లు పడగొట్టిన షమీ.. ఐపీఎల్ లో గుజరాత్ జట్టు తరఫున కూడా తాను ఆడతానని సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇక గత ఐపిఎల్ లో షమీ అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్గా రికార్డు సృష్టించాడు.. ఇక రంజి మ్యాచ్ విషయానికి వస్తే 103/1స్కోర్ తో మధ్యప్రదేశ్ జట్టు రెండవ రోజు ఆట మొదలుపెట్టింది. అయితే ఆ జట్టుకు బెంగాల్ బౌలర్లు సినిమా చూపించారు. సూరజ్ (2/35) దూకుడు కొనసాగించడంతో శుభ్రన్షు(47), రజత్ పాటిదార్(41) అవుట్ కాక తప్పలేదు. ఆ తర్వాత సెమీ ఎంట్రీ ఇచ్చాడు.. మధ్యప్రదేశ్ కెప్టెన్ శుభం శర్మను క్లీన్ బోల్డ్ చేశాడు.

## ఆస్ట్రేలియాలో విఫలమైన భారత బ్యాటర్లు..



భారత క్రికెట్ జట్టు నవంబర్ 15 నుంచి పెర్త్‌లో ఓ ప్రాక్టీస్ మ్యాచ్(నిజమైన మ్యాచ్ వంటి పరిస్థితులు) ద్వారా ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌కు ముందు సిద్ధమవుతోంది. ఇందులో భారత బ్యాట్స్‌మెన్స్ తేలిపోయారు. పెర్త్‌లోని ఫాస్ట్, బౌన్సీ పిచ్‌పై భారత్‌లోని ప్రముఖ బ్యాట్స్‌మెన్స్ అందరూ విఫలమయ్యారు. మ-ుఖేష్ కుమార్, నవదీప్ సైనీ, ప్రసిద్ధ్ కృష్ణ, నితీష్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో కీలక భారత్ బ్యాటర్స్ వికెట్లు కోల్పోయారు. పెర్త్‌లో జరగనున్న తొలి టెస్టుకు సన్నద్ధం కావడానికి, భారత జట్టు భారత్ ఎతో మూడు రోజుల వార్మప్ మ్యాచ్‌కు బదులుగా మ్యాచ్ అనుకరణకు ప్రాధాన్యత ఇచ్చింది. ఇందులో విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ పెవిలియన్ చేరారు. కాగా కేఎల్ రాహుల్ గాయపడ్డాడు. పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియానికి ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న డబ్ల్యూఏసీఏలో భారత జట్టు ప్రాక్టీస్ చేస్తోంది. ఇందులోభాగంగా జైస్వాల్, రాహుల్‌లు ఓపెనింగ్‌కు వచ్చారు. అయితే బౌన్స్ బంతికి రాహుల్ గాయపడడంతో బ్యాటింగ్ చేయకుండానే నిష్క్రమించాల్సి వచ్చింది. రాహుల్ మొదట ఫిజియో సహాయం తీసుకున్నా అతని నొప్పి తగ్గలేదు. అతని మోచేతి దగ్గర బంతి తగిలింది. జైస్వాల్ జోరుమీద కనిపించాడు. తొలి ఓవర్‌లోనే ఫోర్ కొట్టాడు. కానీ ఫుల్ లెంగ్త్ బంతిని ఆడి వికెట్ వెనుక క్యాచ్ ఇచ్చాడు. జైస్వాల్ 15 పరుగులు మాత్రమే చేశాడు. అతడిని నవదీప్ సైనీ అవుట్ చేశాడు. విరాట్ కోహ్లికి కూడా ఆరంభంలో బౌన్స్, స్పీడ్‌తో ఇబ్బంది కలగలేదు. రెండు అద్భుతమైన షాట్లు ఆడి ఫోర్లు సాధించాడు. కానీ స్కోరు 15 వద్ద, అతను ముఖేష్ కుమార్ ఆఫ్ స్టంప్ వెలుపల దొరికిన బంతిని ఆడుతుండగా రెండవ స్లిప్ వద్ద క్యాచ్ ఔట్ అయ్యాడు. రిషబ్ పంత్ తనదైన శైలిలో ఆడడం ప్రారంభించాడు. అతను దూకుడు వైఖరితో వచ్చాడు. కానీ, షార్ట్ ఆఫ్ లెంగ్త్ బంతుల ముందు తడబడుతూ కనిపించాడు. చివరకు 19 పరుగుల వద్ద నితీష్‌రెడ్డి బౌలింగ్‌లో అవుటయ్యాడు.